keratam.in www.digital.keratam.in
# కెరటం
గురువారం, 06 ఏప్రిల్ 2023 పేజీలు 08



రేగా యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ అమర వీరుల స్తూపం వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం





## విద్యార్థుల జీవితాలతో

# బీజేపీ చెలగాటం..

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒక అజ్ఞాని
- లీకేజీలో బిజెపి కుట్ర కోణం... పార్టీ హస్తం...
- బిజెపి అంటే ఒక జూట పార్టీకి ప్రత్యక్ష నిదర్శనంగా మారింది
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం
- బీజేపీ చర్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన రేగా



**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

విద్యార్థుల జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతోందని, లీకేజీలో బిజెపి కుట్ర కోణం ఉందని, లీకేజీల వెనుక బిజెపి పార్టీ హస్తం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, రాష్ట్రంలోని బిజెపి నాయకులు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి, పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ చదువు గురించి అడుగుతుంటే... బిజెపి నాయకులు దానికి సమాధానం చెప్పకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒక అజ్ఞాని మండిపడ్డారు, ప్రస్తుతం బిజెపి అంటే ఒక జూట పార్టీకి ప్రత్యక్ష నిదర్శనంగా మారిందన్నారు. అబద్దాల యూనివర్సిటీలతో ఆ పార్టీ నేతలు డిగ్రీలు పంచుకుంటున్నారని ఎద్దేవ చేశారు. బండి సంజయ్ లాంటి అర్హత లేనోడికి స్థాయిని మించి పదవి ఇస్తే ఇలానే ఉంటుందని విమర్శించారు. సోషల్ మీడియాలో బండి సంజయ్‌ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అన్నారు. రాష్ట్రంలో పరీక్షలు లీకేజీ వ్యవహారంలో బిజెపి కుట్ర కోణం ఉందని తమ అనుమానాలు నిజమయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అబాసపాలు చేయడానికి బిజెపి అగ్ర నాయకత్వం చేసిన కుట్రలో భాగంగానే ఈ పేపర్ లీకేజీలనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ధి పొందాలనుకో వడం వారి దివాలా కోరు రాజకీయ విధానాలు నిదర్శమని విమర్శించారు, ప్రతి విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు అలవాటుగా మారింది అని ఈ విషయంలో వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తున్నదని అన్నారు. 75 ఎండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని రాష్ట్ర ఏర్పాటు తర్వాత రూపు రేఖలు మారిపోయాయి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త పథకాలను శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు పర్వాలేక పోతున్నారని ఆరోపించారు. బిజెపి పలితా రాష్ట్రాలలో ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు సగం కూడా లేవని ఆకలి సేవలు కొనసాగుతుందని పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తున్న బిజెపి పార్టీలకు రాను ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల జడ్పిటిసి పోశం నరసింహారావు, ఎంపీపీ కారం విజయ కుమారి, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు అడపా అప్పారావు, మండల అధ్యక్షులు ముత్యం బాబు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, టౌన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్ , మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే. జావిద్, పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, తడికమల్ల ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

### టిపిడీయూ ఆధ్వర్యంలో
## కర్నె మురళికి ఘన సత్కారం
బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియామకం పట్ల హర్షం

2

### మహనీయులకు
## ఆశయ సాధనకు కృషి చేయాలి
నివాళ్లు అర్పించిన డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ సభ్యులు

2



## టిపిడీయూ ఆధ్వర్యంలో

# కర్నె మురళికి ఘన సత్కారం

- బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియామకం పట్ల హర్షం
- భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలి
- కష్టపడే వారికి సముచితం స్థానం తప్పక ఉంటుంది
- టిపిడీయూ జిల్లా అధ్యక్షులు మర్రి కృష్ణ

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా కర్నె మురళి నియమించడం పట్ల తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్(టిపిడియూ) యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయంలో బుధవారం కర్నె మురళిని టిపిడియూ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిపిడీయూ జిల్లా అధ్యక్షులు మర్రి కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని, కష్టపడే వారికి సముచితం స్థానం తప్పక ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కోసం ఆది నుంచి తన శక్తి వంచన మేరకు కృషి చేస్తూ... సోషల్ మీడియా వేదికగా తనదైన శైలిలో ప్రత్యర్థులను ఎదుర్కొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కర్నె మురళిని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిడియూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే మౌలాలీబాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మపురి నవీన్, కొత్తగూడెం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లకావత్ రమేష్, మాటేటి వెంకట్, త్రిమాట గుడి అడ్డా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.డి. హుస్సేన్, స్వామి, ఉపాధ్యక్షుడు మాటేటి మాధవరావు, బోడగుట్ట అడ్డా ప్రెసిడెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.








## మహనీయులకు ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఘనంగా డా.బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి

### నివాళ్లు అర్పించిన డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ సభ్యులు

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పిలుపు మేరకు డా.బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు. జోగారావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, భారతదేశ ఉప ప్రధాని, 40వ సంవత్సరాలు పార్లమెంటేరియన్, పేద వర్గాల ఆశాజ్యోతి, బిలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి డా.బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతిని ట్రస్ట్‌లో ఘనంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. మహనీయుల ఆశయ సాధన ఆలోచన విధానమే డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద వర్గాల ప్రజలకు విధ్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు ఉచితంగా కలిపిస్తున్నారని తెలిపినారు. వారి ఆలోచన విధానాలను అమలు చేయటమే మనం వారికిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ మేనేజర్లు అంజీ, ప్రభాకర్, ట్రస్ట్ సభ్యులు శంకర్, నరసింహారావు, కిరణ్, హర్షద్, ఇజ్జీవ్ రావు నరేష్, శ్యామ్, రాజు, శ్రీనివాసరావు, శివ, ట్రస్ట్ పి.అర్.ఓ.లు శివ, కిషోర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## నివాళ్లర్పించిన టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ



**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ అంటరాని వారి సమానత్వం కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు అని, భారతదేశంలో హరితవిప్లవం, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో ఆయన ఎంతో సహకారం అందించాడని, కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అని, కార్మిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమం కోసం ఎంతో పాటుపడ్డారు అని, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, రక్షణ, వ్యవసాయ, కార్మిక, రవాణా మంత్రిగా అనేక పదవులు ఆయన కృషికి ఆయనను వరించాయని, ఇలాంటి మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత మన పైన ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల శాంతయ్యా,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పౌల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ జలీల్, మైనార్టీ జనరల్ సెక్రటరీ నియోజకవర్గం గులాం మతీన్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, లీగల్ సెల్ నాయకులు అరకల కరుణాకర్, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, కొండం వెంకన్న గౌడ్, వాలి,జక్కుల శ్రీను, కలిపాక సత్యనారాయణ, రామ్ నాయక్, సారంగా పాని, గడ్డిగుట్ట నరేష్, శనగ లక్ష్మణ్, పక్రొద్దిన్, బుఖ్య శ్రీనివాస్, రమేష్, బట్టు గణేష్, కృష్ణ మూర్తి, మొద్దు శీను, స్టీవెన్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## చిత్రపటానికి పూలమాలలు వేసిన దిండిగాల

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

స్వతంత్ర సమర యోధుడు, బహు కాలం పాటు మంత్రి పదవికి వన్నె తెచ్చిన మృధు స్వభావి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దిండిగాల మాట్లాడుతూ, 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని చంద్వ అనే చిన్న గ్రామంలో జన్మించారని చెప్పారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా చురుకైన పాత్ర పోషించారని చెప్పారు.



అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారన్నారు. ప్రధానంగా 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడిందన్నారు. భారతదే శంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలిపారని అన్నారు. భారత అత్యవసర స్థితి సమయంలో ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977 లో కాంగ్రెస్‌ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరారని.తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని చెప్పారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువ లేని బాబు జగ్జీవన్ రామ్ సేవ స్ఫూర్తిని అందరూ అలవర్చుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో గ్రంథపాలకురాలు జీ.మణి. మృదుల, గ్రంథాలయ సిబ్బంది, శివ, జయరాం, భాష, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జీ.మణిమృ దుల, గ్రంథాలయ సిబ్బందితో పాటు శివ ,జయరాం మునీర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.









## బాబు జగ్గీవన్ రామ్

## ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీఎం కేసీఆర్ తెచ్చిన దళిత బంధు దేశానికే ఆదర్శం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్గీవన్ రామ్ జయంతి వేడుకలు

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

బాబు జగ్గీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని, సీఎం కేసీఆర్ తెచ్చిన దళిత బంధు దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పాల్గొని, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం ఆదర్శ నేత బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తరతరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎంతో పాటు పడుతున్నారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు ఆశయాల సాధనగా దిశగా దళిత బంధు వంటి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. తద్వారా సామాజిక ఆర్థిక రంగాలలో ఆత్మ గౌర వాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్, ఓబీసీ నాయకులు అల్లాడి నరసింహారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు పెగడ బిక్షపతి, గరిమెలపాడు ఉపసర్పంచ్ కృష్ణారావు,పాల్వంచ పట్టణ అధ్యక్షులు కాపా శ్రీనివాస్ రావు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎండి దావూద్, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బట్టు మురళి, యువజన నాయకులు భూక్యగిరి ప్రసాద్, సంగు యాలాద్రి, రామగిరి లక్ష్మణ చారి, ఎండి ఉస్మాన్, ఎల్లావుల రామ్, గోపి, జయ ప్రకాష్, గాండ్ల సురేష్, నరసింహారావు, విశ్వనాథం, లక్ష్మణ్, షేక్ షాను, తదితరులు పాల్గొన్నారు...

## గూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఘనమైన నివాళి
- చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్



**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బుధవారం అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఆశయ సాధన కోసం యువత ప్రతిన పూనాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుడిగా, భారత ఉప ప్రధానిగా, భారతదేశం లోనే ఎక్కువకాలం క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే సొంతమని ఆయన కొనియాడారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జన్మదినాన్ని సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు కే.పుల్లయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అనుబోలు రాంప్రసాదరావులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గ్రామీణ కార్మిక ఉద్యమ నిర్మాతగా, జాతీయ నేతగా, కార్మిక మంత్రిగా, ఆయన మరణించేంతవరకు కేంద్ర క్యాబినెట్లో ప్రజలకు సేవ చేసిన ఘనత ఆయనకు దక్కిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డి.రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ సాహు, లైబ్రేరి సెక్రెటరీ యాస యుగంధర్ నాయుడు, మహిళా ప్రతినిధి అత్తులూరి మనోరమ, సీనియర్ న్యాయవాదులు సి.హెచ్. హనుమంతరావు, లక్కినేని సత్యనారాయణ, జి.రామచంద్రారెడ్డి, బి.చిరంజీవిరావు, పి.నాగేశ్వర్ రావు, ఎన్.వి.రాజేష్, నగేష్ కుమార్, మెందు రాజ మల్లు, న్యాయవాదులు మునిగడప వెంకటే శ్వర్లు, ఉప్పు అరుణ్, పసుపులేటి శ్రీనివాస్, యువ న్యాయవాదులు పాతూరి పాండురంగ విఠల్, మారపాక రమేష్, గద్దల రమేష్, పొన్నెకంటి రాజీవ్, అరుణలత తదితరులు పాల్గొన్నారు.



దళితులు, బహుజనుల అభివృద్ధికి కృషి చేసిన

## మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి
- అంబేద్కర్ సెంటర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వనమా

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

దళితులు, బహుజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ (పోస్ట్ ఆఫీస్)లో మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన చేసి, అనంతరం అంబేద్కర్ భవన్లో జరిగిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ దళితుల బహుజనుల అభ్యున్నత కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని, వారి సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపి బాదావత్ శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సింగరేణి మాజీ జిఎం ఆనందరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జయంతి వేడుకల కన్వీనర్ గుండా రమేష్, మద్దెల శివకుమార్, కుసపాటి శీను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశానికి కాబోయే ప్రధాని రాహుల్

- మోడీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా చేసేదేమీలేదు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ
- హత్ సే హత్ అభియాన్ జోడో యాత్రలో ధ్వజం

**శామ్, ఏప్రిల్05(కెరటం ప్రతినిధి)**

దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని, మోడీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా చేసేదేమీలేదని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి రైల్వే స్టేషన్ నుండి హత్ సే హత్ అభియాన్ జోడో యాత్ర మొదలులై యం.జి రోడ్డు, పెద్దబజార్, చిన్నబజార్‌ల యందు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో భారీ జన సందోహంతో యాత్ర నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏడవల్లి ప్రతి ఒక్కరినీ కలిసి కరపత్రాలు పంపిణీ చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏమి చేస్తుందని, చెప్పుకుంటూ





కదిలారు. బి.అర్.యస్, బీజేపీ పార్టీలు అవలంబిస్తున్న నిరంకుశ పాలనను ప్రజల కళ్ళకు కట్టినట్టు వివరిస్తూ ముందుకు సాగారు. మోదీ మా నాయకుడు రాహుల్ గాంధీపై కక్ష పూరితంగా కక్షకి పాల్పడుతున్న, ఎన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ప్రజలందరూ గమనిస్తూన్నారు మోదీ నీ సంపాదన, నీ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకుంటున్న విధానాన్ని ఎండగడుతున్నందుకు దేశాన్ని అప్పుల పాలు చేస్తున్న విధానాన్ని బయట పెడుతున్నాడు అందుకు గానూ నీవు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసవా మోడీ ఒక్కటి మాత్రం గుర్తుంచుకో నీవు ఏ మోదీతో కేసులు పెట్టించిన మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడు రాబోవు ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.

రాహుల్ గాంధీ చెప్పిన ప్రతి ఒక్క హామీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయి. పేద ప్రజల గుండె చప్పుడు కాంగ్రెస్ పార్టీ అని కేసిఆర్ రాష్ట్రంలో చేస్తున్న నీచపు పాలనకు ప్రజలు చరమ గీతం పాడక తప్పదు. బంగారు తెలంగాణ అని భ్రష్టు పట్టిన తెలంగాణ చేసి రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. రాష్ట్రంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చక పోగ విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇక నీ మాటలు ప్రజలు నమ్మరు కేసిఆర్ నీ మాటలు కేవలం త్రాగిన వాడి మాటలు నీటి మీద రాతల మాదిరి తప్ప ఉపయోగం లేదు కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరునీ ఏడవల్లి కృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ నాయకులు జెలిల్, మైనార్టీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ గులాం మతీన్,లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, లీగల్ సెల్ నియోజకవర్గ ఇంచార్జీ అరకల కర్ణకర్, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, పైడిపల్లి మనోహర్, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, రామనాయక్, టౌన్ మహిళ అధ్యక్షురాలు వాలి,టౌన్ నాయకురాలు చంద్రకళ, కలిపాక సత్యనారాయణ, సారంగా ఫని, నాగేశ్వరావు, జక్కుల శ్రీనివాస్, గడ్డిగుట్ట నరేష్, శనగ లక్ష్మణ్, మహ్మద్ పక్రొద్దిన్, భూక్యా శ్రీనివాస్, బట్టు గణేష్, కృష్ణ మూర్తి, స్టీఫెన్ లాజరస్, మొద్దు శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

